# గ్రామ పంచాయతీ ఎన్నికలు

## చట్టేతర ఫారాలు

## విషయ సూచిక



| క్రమ సంఖ్య | వివరాలు |
|---|---|
| 1 | నేరచరిత్ర, ఆదాయ వ్యయముల వివరములు మరియు విద్యార్హతలు మొదలగు విషయముల డిక్లరేషన్ |
| 2 | ఎన్నికల వ్యయానికి సంబంధించి నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థి చేయాల్సిన డిక్లరేషన్ |
| 3 | అభ్యర్థులు ఎన్నికల వ్యయాల నిమిత్తం నిర్వహించాల్సిన ఫారాలు (I నుండి IV వరకు) |
| 4 | నామినేషన్ పత్రం చెక్ లిస్టు (రిటర్నింగ్ అధికారి) |
| 5 | స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి |
| 6 | పోటీచేయు అభ్యర్థులకు జారి చేయు గుర్తింపు కార్డు |
| 7 | పోటీ చేసే అభ్యర్థులు మరియు వారి ఎన్నికల ఏజెంట్ల నమూనా సంతకాలు |
| 8 | వాహన అనుమతి నమూనా |
| 9 | పోలింగు మరియు కౌంటింగు సిబ్బందికి జారి చేయు గుర్తింపు కార్డు |
| 10 | పోలింగ్ ఏజెంట్లకు జారి చేయు గుర్తింపు కార్డు |
| 11 | కౌంటింగ్ ఏజెంట్లకు జారి చేయు గుర్తింపు కార్డు |
| 12 | ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం 1994, సెక్షన్ 225 క్రింద, పోలింగ్ బూతుల నుండి బ్యాలెట్ పేపర్లను లేదా బ్యాలెట్ బాక్సులను తొలగించినప్పుడు నివేదించవలసిన నమూనా రిపోర్ట్ |
| 13 | ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం 1994, సెక్షన్ 225B క్రింద అత్యవసర పరిస్థితులలో ఎన్నికను వాయిదా వేయడానికి నివేదించవలసిన నమూనా రిపోర్టు |
| 14 | ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం 1994, సెక్షన్ 225C క్రింద, బ్యాలెట్ బాక్సులను ధ్వంసం చేయుట మరియు పాడుచేయుట మొదలగు సంఘటనలపై నివేదించవలసిన నమూనా రిపోర్టు |
| 15 | ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం 1994, సెక్షన్ 225D క్రింద, బ్యాలెట్ పేపర్లను కౌంటింగుకు ముందు రిటర్నింగు అధికారి నుండి అక్రమంగా స్వాధిన పరచుకొనుట లేదా ధ్వంసం చేయుట మొదలగు సంఘటనలపై నివేదించవలసిన నమూనా రిపోర్టు |
| 16 | ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం 1994, సెక్షన్ 231 క్రింద, పోలింగ్ బూతులను స్వాధిన పరచుకున్నప్పుడు నివేదించవలసిన నమూనా రిపోర్టు |
| 17 | ప్రిసైడింగు అధికారి డిక్లరేషన్ (పార్ట్–I నుండి పార్ట్ III వరకు) |
| 18 | వయస్సు నిర్ధారణకు ఓటరు ఇచ్చే డిక్లరేషన్ ఫారం |
| 19 | ఓటర్ల వయస్సు గురించి ప్రిసైడింగ్ అధికారి డిక్లరేషన్ |
| 20 | చెల్లించిన ఛాలెంజ్ రుసుము కోసం రసీదు |
| 21 | పోలింగ్ స్టేషన్ సందర్శన వివరాలు (Visit Sheet) |
| 22 | ఎస్.హెచ్.ఓ . (SHO) పోలీస్ కు ఫిర్యాదు లేఖ |
| 23 | వినియోగించిన పేపరు సీళ్ల రికార్డు |
| 24 | ప్రిసైడింగ్ అధికారుల డైరి (దినచర్య) |

**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం**

**<u>ఉత్తరువు</u>**

**సంఖ్య: 12 /SEC-B2/2019** **తేది. 25.01.2019**

విషయం:గ్రామ పంచాయతీ ఎన్నికలు - పోటీ చేయు అభ్యర్థులు వారి గత నేర చరిత్ర (Criminal Antecedents), ఆస్తులు, అప్పులు మరియు విద్యా విషయముల అర్హతలకు సంబంధించిన సమాచారంను నామినేషన్ పత్రంతో పాటు వెల్లడించుట కొరకు ఉపయోగించవలసిన స్వీయ ప్రకటన పత్రం (Self-Declaration) – నమూనా మరియు ఆదేశాలు - జారీ చేయడమైనది.

★★★

పంచాయతీ రాజ్ సంస్థలకు జరుగు ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు వారి నామినేషన్ పత్రంతో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన విధంగా ఇద్దరు సాక్షుల ధృవీకరణతో నిర్దిష్ట నమూనాలో తమ గత నేరచరిత్ర, ఆస్తులు, అప్పులు, విద్యావిషయక అర్హతలకు సంబంధించి ఒక స్వీయ ప్రకటనా పత్రం (Self-Declaration) దాఖలు చేయాలని, 2006-ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ (ఎన్నికల నిర్వహణ) నియమాలలోని 9వ నియమము యొక్క (3)వ ఉపనియమం తెలియజేస్తున్నది.

గ్రామ పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా నిర్వహింపబడతాయి కాబట్టి, పై నియమాన్ని అనుసరించి, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు నామినేషనుతో పాటు సమర్పించే స్వీయ ప్రకటనా పత్రం (Self-Declaration) నమూనాను ప్రత్యేకంగా నిర్ధేశించి, జారీచేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిశ్చయించింది.

భారత రాజ్యాంగం అధికరణ 243K ద్వారా తనకు సంక్రమించిన అధికారాలను మరియు ఇందుకు వీలు కల్పించే అన్ని ఇతర అధికారాలను పురస్కరించుకొని, మరియు ఈ విషయమై లోగడ జారీ చేసిన ఉత్తర్వులను రద్దుపరుస్తూ, 2006-ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ (ఎన్నికల నిర్వహణ) నియమాలలోని 9వ నియమము యొక్క (3)వ ఉపనియమాన్ని అనుసరించి, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు సమాచారాన్ని వెల్లడించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఒక స్వీయ ప్రకటనా నమూనాను (Self-Declaration) ఈ ఉత్తర్వు ద్వారా నిర్ధిష్టపరుస్తూ, ఈక్రింది ఆదేశాలను జారీ చేయడమైనది.

1. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యుడిగా లేక సర్పంచుగా పోటీ చేయదలచే ప్రతి అభ్యర్థి, తన నామినేషను పత్రంతో పాటుగా, ఈ ఉత్తర్వులోని అనుబంధం ద్వారా నిర్దేశించిన నమూనాలో ఒక స్వీయ ప్రకటనా పత్రాన్ని, ఇద్దరు సాక్షుల ధృవీకరణతో సమర్పించవలసి ఉంటుంది. స్వీయ ప్రకటనలోని విషయాలకు సంబంధించి అభ్యర్థులు తమ యొక్క పూర్తి మరియు సమగ్ర సమాచారాన్ని తెలియపరచవలసి ఉంటుంది.

2. అభ్యర్థి తన స్వీయ ప్రకటన పత్రం సమర్పించకున్ననూ లేదా అసంపూర్తిగా సమర్పించిననూ, సంబంధిత నియమాల ప్రకారం తన నామినేషను పత్రం రిటర్నింగు అధికారిచే తిరస్కరణకు గురికాబడుతుంది. ప్రకటన పత్రంలో అన్ని గడులను తప్పక పూరించాలి మరియు ఏ గడినీ ఖాళీగా ఉంచరాదు. ఏ అంశం గురించైనా తెలియజేయుటకు ఎటువంటి సమాచారం లేనప్పుడు, సందర్భాన్ని బట్టి, 'ఏమీ లేదు' లేక 'వర్తించదు' అని తెలియజేయాలి.

3. అయితే, నిర్ణీత నమూనాలో స్వీయ ప్రకటన పత్రాన్ని సమగ్రంగా పూరించి సమర్పించినప్పుడు, అట్టి స్వీయ ప్రకటన పత్రంలో తప్పుడు సమాచారం ఇవ్వబడిందనే కారణంతో, సదరు నామినేషను పత్రాన్ని రిటర్నింగు అధికారి తిరస్కరించరాదు.

4. అభ్యర్థులు తమ సమాచారాన్ని పొందుపర్చిన స్వీయ ప్రకటన ప్రతులను సంబంధిత రిటర్నింగు అధికారి తన కార్యాలయ నోటీసు బోర్డులో ఉంచుట ద్వారా బహిర్గతం చేయవలసి ఉంటుంది. అంతేకాకుండా, పోటీచేయు ఇతర అభ్యర్థులకు మరియు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు వారు కోరినయెడల ఈ ప్రతులను సరఫరా చేయాలి.

5. ఒక అభ్యర్థి సమర్పించిన సమాచారానికి భిన్నంగా పోటీలో ఉన్న మరియొక అభ్యర్థి ఎవరైనా ఒక స్వీయ ప్రకటన ద్వారా ఇద్దరు సాక్షుల ధృవీకరణతో సమర్పిస్తే, అట్టి ప్రకటన ప్రతిని కూడా పై విధంగానే ప్రకటించి, ప్రతులను సరఫరా చేయాలి.

నామినేషన్ పత్రాలతో పాటుగా ఈ ఉత్తర్వు ప్రతిని అనుబంధంతో సహా పోటీచేయు ప్రతి అభ్యర్థికి అందేటట్లు చూడాలని రిటర్నింగు అధికార్లకు నిర్దేశించాలని, ఆదేశించడమైనది.

**డా|| ఎన్. రమేశ్ కుమార్**
**రాష్ట్ర ఎన్నికల కమిషనరు**

ఈ క్రింది వారికి:-

1. కలెక్టర్లు మరియు జిల్లా ఎన్నికల అధికారులు అందరికి.
2. జిల్లా పంచాయతి అధికారులు అందరికి.
3. రిటర్నింగ్ అధికారులు అందరికీ (సంబంధిత కలెక్టర్లు మరియు జిల్లా ఎన్నికల అధికార్ల ద్వారా)

ప్రతులు:

1. ఎన్నికల ప్రాధికారి మరియు సంచాలకులు, పంచాయతీ రాజ్ శాఖ.
2. ముఖ్య కార్యదర్శి, పంచాయతీ రాజ్ శాఖ.

(25-01-2019 తేది గల ఉత్తరువు నెం. 12/SEC-B2/2019 యొక్క అనుబంధం)

(గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీచేయు అభ్యర్థి తన నామినేషన్ పత్రంతో పాటు రిటర్నింగు అధికారికి సమర్పించవలసిన ఇద్దరు సాక్షుల సంతకాలతో కూడిన స్వీయ ప్రకటన పత్రం).

సర్పంచు / వార్డు సభ్యుడు ........................................ వ వార్డు, ............................................................... గ్రామ పంచాయతీ, ..................................... మండల ప్రజా పరిషత్తు ఎన్నిక.

నేను ..................................................................., తండ్రి / భర్త: ..................................................................., వయస్సు: ............ సంవత్సరాలు, చిరునామా:............................................................................................................................ (పూర్తి తపాలా చిరునామాను పేర్కొనండి), పైన పేర్కొన్న ఎన్నికలో ఒక అభ్యర్థిగా రూఢిగా ధృవీకరించి మరియు ప్రమాణపూర్వకంగా ఈక్రింది సమాచారాన్ని తెలియజేయుచున్నాను .

1) PAN (Permanent Account Number) వివరాలు మరియు ఆదాయపు పన్ను రిటర్నుల ఫైలింగ్ వివరాలు:

| క్రమ సంఖ్య | పేర్లు | శాశ్వత ఖాతా నెంబరు (Income Tax PAN No.) | ఆదాయ పన్ను రిటర్ను దాఖలు చేసిన చివరి ఆర్థిక సంవత్సరం | ఆదాయ పన్ను రిటర్నులలో చూపిన మొత్తం ఆదాయం (రూ.లలో) |
|---|---|---|---|---|
| 1 | అభ్యర్థి పేరు | | | |
| 2 | భార్య/భర్త పేరు | | | |
| 3 | ఆధారపడిన వ్యక్తి – 1 పేరు | | | |
| 4 | ఆధారపడిన వ్యక్తి – 2 పేరు | | | |
| 5 | ఆధారపడిన వ్యక్తి – 3 పేరు | | | |

2) నాపై కోర్టు చేపట్టిన విచారణలో గల కేసు(లు) మరియు పెండింగులో ఉన్న కేసులు:

| క్రమ సంఖ్య | కోర్టు విచారణకు చేపట్టిన కేసుల వివరాలు, చట్టంలోని విభాగాలు, విచారణకు చేపట్టిన నేరం వివరణ | (2) లో చూపిన కోర్టు పేరు, కేసు నంబరు మరియు విచారణకు స్వీకరించిన ఉత్తరువు తేది | (3)లోని ఉత్తర్వులకు వ్యతిరేకంగా అప్పీళ్ళకు ఏమైనా వెళ్ళినట్లయితే వాటి వివరాలు / రివిజనుకు పెట్టుకున్న దరఖాస్తుల వివరాలు |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. | | | |
| 2. | | | |
| 3. | | | |

3) కోర్టు ద్వారా శిక్ష పడినటువంటి నాపై గల కేసుల వివరాలు:

| క్రమ సంఖ్య | చట్టంలోని ఏ విభాగం క్రింద నేర విచారణ చేసి, నేరస్తుడుగా నిర్ధారించినారు మరియు అట్టి నేర వివరాలు | కోర్టు(ల) పేరు, కేసు(ల) నంబరు మరియు ఉత్తరువు(ల) తేది (లు) | విధింపబడినటువంటి శిక్ష |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. | | | |
| 2. | | | |
| 3. | | | |

**4) నాకు, నా భాగస్వామికి, నాపై ఆధారపడిన వారి ఆస్తులకు (చర, స్థిర మున్నగునవి) సంబంధించిన వివరాలను ఈ క్రింద తెలియజేస్తున్నాను.**

**(ఎ) చరాస్తుల వివరాలు:**

గమనిక :-

1. ఉమ్మడి పేరుతో ఆస్తులు అంటే, ఉమ్మడి ఆస్తిలోని వాటాను కూడా తెలియజేయాల్సి ఉంటుంది.
2. జమ / పెట్టుబడి విషయాలలో క్రమ సంఖ్య / జమచేసిన సొమ్ము మొత్తం / జమచేసిన తేదీ / పథకం / బ్యాంకు పేరు / సంస్థ దాని శాఖ వివరాలను పేర్కొనాలి.
3. బాండ్లు / షేర్లు / డిబెంచర్ల విలువ, తత్సంబంధిత కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజి జాబితాలో ఉన్నట్లయితే ప్రస్తుత మార్కెట్ విలువ, జాబితాలో లేని కంపెనీల వివరాలను పుస్తకాలలో పేర్కొన్న ప్రకారం చూపించాలి.
4. ఆధారపడ్డ వారు అంటే, ఒక వ్యక్తి సంపూర్ణంగా అభ్యర్థి ఆదాయంపైనే ఆధారపడినవాడు అని అర్థం.
5. ప్రతి పెట్టుబడి మరియు ఎంత మొత్తంతో అట్టి పెట్టుబడి పెట్టినారో తదితర వివరాలను పేర్కొనాలి.

| క్రమ సంఖ్య | వివరాలు | అభ్యర్థి | జీవిత భాగస్వామి | ఆధారపడిన వ్యక్తి-1 | ఆధారపడిన వ్యక్తి-2 | ఆధారపడిన వ్యక్తి-3 |
|---|---|---|---|---|---|---|
| (i) | చేతిలో వున్న నగదు (రూపాయలలో) | | | | | |
| (ii) | బ్యాంకులో జమచేసిన ఖాతాల వివరాలు (FDRs, టర్మ్ డిపాజిట్లు, సేవింగ్ ఖాతాలతో సహా ఇతరత్రా డిపాజిట్లు), ఫైనాన్షియల్ సంస్థల డిపాజిట్లు, బ్యాంకింగేతర ఫైనాన్షియల్ కంపెనీలు మరియు సహకార సంస్థలలో జమ చేసినట్టి సొమ్ము మొత్తం (రూ||లలో). | | | | | |
| (iii) | బాండ్లలో, డిబెంచర్లలో ఉన్న పెట్టుబడి వివరాలు / కంపెనీలలోని షేర్లు మరియు యూనిట్లు / మ్యూచువల్ ఫండ్స్ మరియు ఇంకా ఇతరత్రా వివరాలు మరియు వాటి మొత్తం పెట్టుబడి సొమ్ము మొత్తం (రూ||లలో). | | | | | |
| (iv) | NSS, పోస్టల్ సేవింగ్స్, ఇన్సూరెన్స్ పాలసీలు ఇంకా పోస్టాఫీసు, ఇన్సూరెన్సు మరియు ఇతర ఫైనాన్షియల్ కంపెనీలలో ఉంచిన ఆర్థిక పెట్టుబడి వివరాలు (రూ||లలో). | | | | | |
| (v) | వ్యక్తిగత రుణాలుగా / అడ్వాన్సుగా ఏదైనా వ్యక్తికి లేక సంస్థ, కంపెనీ, ట్రస్ట్, మొదలైన వాటికి ఇచ్చినటువంటి మొత్తం సొమ్ము మరియు ఇతర రుణగ్రస్తుల నుంచి రావలసిన సొమ్ము మొత్తం వివరాలు (రూ||లలో). | | | | | |
| (vi) | కలిగివున్న మోటారు వాహనాలు / విమానాలు / పడవలు / ఓడలు మరియు వాటి తయారీ, రిజిస్ట్రేషన్ నెంబరు, మున్నగువాటి వివరాలు, కొనుగోలు చేసిన సంవత్సరం, మొత్తం విలువ (రూ||లలో). | | | | | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| (vii) | నగలు, బులియన్, ఇతర విలువైన వస్తువులు మరియు వాటి బరువు, విలువ మొత్తం వివరాలు (రూ||లలో) | | | | | |
| (viii) | క్లయింలు / వడ్డీలు గల ఇతర విలువైన ఆస్తులు ఏమైనా ఉన్నట్లయితే, వాటి వివరాలు (రూ||లలో) | | | | | |
| (ix) | **స్థూల విలువ మొత్తం (రూ||లలో)** | | | | | |

**బి. స్థిరాస్తుల వివరాలు:**

గమనిక:-

1. ఉమ్మడి ఆస్తుల విషయంలో అట్టి ఆస్తిలో వాటా వివరాలను పొందుపరచవలసి ఉంటుంది.
2. కలిగివున్న ప్రతీ భూమి లేదా భవనము లేదా అపార్టుమెంటుల వివరాలు విడివిడిగా పొందుపర్చవలసి ఉంటుంది.

| క్రమ సంఖ్య | వివరాలు | అభ్యర్థి | జీవిత భాగస్వామి | ఆధారపడిన వ్యక్తి-1 | ఆధారపడిన వ్యక్తి-2 | ఆధారపడిన వ్యక్తి-3 |
|---|---|---|---|---|---|---|
| (I) | వ్యవసాయ భూమి: ప్రాంతము(లు), సర్వే నెంబరు(లు) | | | | | |
| | విస్తీర్ణం (ఎకరాలలో) | | | | | |
| ఏ | వారసత్వ సంపద (విస్తీర్ణం) | | | | | |
| బి | స్వయంగా సంపాదించినది | | | | | |
| (i) | విస్తీర్ణం | | | | | |
| (ii) | కొనుగోలు చేసిన తేది | | | | | |
| (iii) | కొనుగోలు చేసిన సమయంలో ఆ భూమి విలువ | | | | | |
| సి | భూమిపై ఏదైనా నిర్మాణం, అభివృద్ధి కోసం పెట్టిన పెట్టుబడి వివరాలు | | | | | |
| డి | ప్రస్తుత మార్కెట్ విలువ సుమారుగా (ఏ + బి) | | | | | |
| (II) | వ్యవసాయేతర భూమి: ప్రాంతము(లు), సర్వే నెంబరు(లు) | | | | | |
| | విస్తీర్ణం (ఎకరాలలో) | | | | | |
| ఏ | వారసత్వ సంపద (విస్తీర్ణం) | | | | | |
| బి | స్వయంగా సంపాదించినది | | | | | |
| (i) | విస్తీర్ణం | | | | | |
| (ii) | కొనుగోలు చేసిన తేది | | | | | |
| (iii) | కొనుగోలు చేసిన సమయంలో ఆ భూమి విలువ | | | | | |
| సి | భూమిపై ఏదైనా నిర్మాణం, అభివృద్ధి కోసం పెట్టిన పెట్టుబడి వివరాలు | | | | | |
| డి | ప్రస్తుత మార్కెట్ విలువ సుమారుగా (ఏ + బి) | | | | | |
| (III) | వాణిజ్యపరమైన భవనాలు : | | | | | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | (అపార్టుమెంటులతో పాటుగా) ప్రాంతము (లు), సర్వే నెంబరు (లు) | | | | | |
| | భవన విస్తీర్ణం (Built up area) (చదరపు అడుగులలో) | | | | | |
| ఏ | వారసత్వ సంపద (విస్తీర్ణం) | | | | | |
| బి | స్వయంగా సంపాదించిన ఆస్తి అయితే | | | | | |
| (i) | వివరము, విస్తీర్ణం | | | | | |
| (ii) | కొనుగోలు చేసిన తేది | | | | | |
| (iii) | కొనుగోలు చేసిన సమయంలో ఆ ఆస్తి విలువ | | | | | |
| సి | ప్రస్తుత మార్కెట్ విలువ సుమారుగా (ఏ + బి) | | | | | |
| (IV) | <u>నివాసిత భవనాలు :</u> (అపార్టుమెంటులతో పాటుగా) ప్రాంతము (లు), సర్వే నెంబరు (లు) | | | | | |
| | భవన విస్తీర్ణం (Built up area) (చదరపు అడుగులలో) | | | | | |
| ఏ | వారసత్వ సంపద (విస్తీర్ణం) | | | | | |
| బి | స్వయంగా సంపాదించిన ఆస్తి అయితే | | | | | |
| (i) | కొనుగోలు చేసిన తేది | | | | | |
| (ii) | కొనుగోలు చేసిన సమయంలో ఆ ఆస్తి విలువ | | | | | |
| సి | ప్రస్తుత మార్కెట్ విలువ సుమారుగా (ఏ + బి) | | | | | |
| (V) | <u>ఇతర ఆస్తుల వివరాలు:</u> (ఆస్తి హక్కు కలిగినటువంటివి) | | | | | |
| (VI) | **పైన తెలిపిన (I) నుండి (V) వరకు తెలిపిన మొత్తం ఆస్తుల ప్రస్తుత మార్కెట్ విలువ మొత్తం** | | | | | |

**5) వివిధ ప్రభుత్వ ఆర్థిక సంస్థలు, ప్రభుత్వము నుండి తీసుకున్న అప్పులు / బకాయిల వివరాలను ఈ కింది విధంగా నేను తెలియజేయుచున్నాను.**

గమనిక:- ప్రతి బ్యాంకు, ఆర్థిక సంస్థ లేదా వ్యక్తి వివరాలు విడివిడిగా సొమ్ముతో సహా తెలియజేయాలి).

| క్రమ సంఖ్య | వివరాలు | అభ్యర్థి | జీవిత భాగస్వామి | ఆధారపడిన వ్యక్తి-1 | ఆధారపడిన వ్యక్తి-2 | ఆధారపడిన వ్యక్తి-3 |
|---|---|---|---|---|---|---|
| (i) | <u>రుణాలు లేదా బ్యాంకుకు/ఆర్థిక సహాయ సంస్థలకు ఉన్న బాకీలు:</u> బ్యాంక్ లేదా ఆర్థిక సహాయ సంస్థ పేరు, బాకీ పడిన సొమ్ము మొత్తం, రుణ స్వభావం. | | | | | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | పైన (i)లో తెలిపినవి కాకుండా, ఏదైనా ఇతర వ్యక్తులకు / సంస్థలకు / మీరు పూర్తిగా / పాక్షికంగా రుణపడి ఉన్న వివరాలు : | | | | | |
| ఏ | రుణదాత (ల) పేరు (పేర్లు) | | | | | |
| బి | రుణ విలువ | | | | | |
| సి | రుణ స్వభావం | | | | | |
| | ఏదైనా ఇతర అప్పులు ఉన్నచో, వాటి వివరములు | | | | | |
| | **మొత్తం అప్పులు / బకాయిల స్థూల విలువ** | | | | | |
| (ii) | <u>ప్రభుత్వ బకాయిలు:</u> గృహ వసతి కల్పనకు గాను ప్రభుత్వ శాఖలకు చెల్లించవలసిన బకాయిలు | | | | | |
| | నీటి సరఫరాతో సంబంధమున్న శాఖలకు చెల్లించవలసిన బాకీలు | | | | | |
| | విద్యుత్తు సరఫరాతో సంబంధమున్న శాఖలకు చెల్లించవలసిన బాకీలు | | | | | |
| | టెలిఫోనులు / మొబైల్ ఫోన్ల సేవలతో సంబంధమున్న శాఖలకు చెల్లించవలసిన బకాయిలు | | | | | |
| | ప్రభుత్వ రవాణా శాఖకు చెల్లించవలసిన బకాయిలు (విమానాలు, హెలికాప్టర్లతో సహా) | | | | | |
| | ఆదాయ పన్ను బకాయిలు | | | | | |
| | ఆస్తి పన్ను బకాయిలు | | | | | |
| | సర్వీసు పన్ను బకాయిలు | | | | | |
| | మునిసిపల్ / ఆస్తి పన్ను బకాయిలు | | | | | |
| | అమ్మకం పన్ను బకాయిలు | | | | | |
| | ఏదైనా ఇతర బకాయిలు | | | | | |
| | **అన్ని ప్రభుత్వ శాఖలకు చెల్లించవలసిన బకాయిలు వెరసి మొత్తం** | | | | | |

6) **వృత్తి లేదా వ్యాపార వివరాలు :**

ఏ) వ్యక్తిగతంగా: ..........................................

బి) భార్య / భర్త : ..........................................

7) **నా విద్యార్హతలు ఈ క్రింద విధంగా ఉన్నాయి:**

(సర్టిఫికేటు / డిప్లమా / డిగ్రీ కోర్సుల పూర్తి వివరాలతో ఉన్నత పాఠశాల విద్య / విశ్వవిద్యాలయంలో చదివిన విద్య వివరాలు, మరియు ఏ సంవత్సరంలో పూర్తి చేసింది, రిమార్కులు / ఇతర వివరాలు ఏమైనా ఉన్నట్లయితే వాటిని తెలియపర్చాలి).

| క్రమ సంఖ్య | సర్టిఫికేట్ / డిప్లొమా / డిగ్రీ తదితర కోర్సుల వివరాలు | చదివిన పాఠశాల / కళాశాల / విశ్వవిద్యాలయం పేరు | కోర్సు పూర్తి చేసిన సంవత్సరం యొక్క వివరాలు | రిమార్కులు / ఇతర వివరాలు ఏమైనా ఉన్నట్లయితే |
|---|---|---|---|---|
| 1 | | | | |
| 2 | | | | |
| 3 | | | | |

## ధృఢీ ప్రకటన

పైన స్వీయ ప్రకటన ద్వారా తెలిపిన వివరాలు నాకు తెలిసినంత మేరకు మరియు నేను విశ్వసించినంత మేరకు వాస్తవమైనవి మరియు సరైనవని, ఇందులో ఏ భాగం అవాస్తవం కాదని, దాని నుండి ఏదియూ రహస్యంగా ఉంచబడలేదని ఇందుమూలముగా ప్రకటిస్తున్నాను.

ఈ ప్రకటన ...................................................... తేదీన చేయడమైనది. (తేదీ పేర్కొనాలి)

**ధృఢీ ప్రకటన చేయు వ్యక్తి సంతకం**

**సాక్షులు (సంతకం, పేరు మరియు చిరునామా):**

1.

2.

**గమనిక :**

1. ఇద్దరు సాక్షుల సంతకాలతో కూడిన స్వీయ ప్రకటనను (Self-Declaration) అభ్యర్థి తన నామినేషన్ పత్రంతో పాటుగా దాఖలు చేయవలసి ఉంటుంది. ఏ అభ్యర్థి అయినా నామినేషనుతో పాటు స్వీయ ప్రకటన దాఖలు చేయనట్లయితే, అట్టి అభ్యర్థి నామినేషన్లు దాఖలు చేసేందుకు గల ఆఖరి తేదీన సాయంత్రం 5 గంటల లోపు తప్పనిసరిగా స్వీయ ప్రకటనను దాఖలు చేయవలసి ఉంటుంది.
2. స్వీయ ప్రకటన పత్రంలో అన్ని గడులను పూరించాలి. ఏ గడిని ఖాళీగా వదలివేయరాదు. ఏదైనా అంశం గురించి తెలియజేయడానికి ఎటువంటి సమాచారం లేనిచో, సందర్భాన్ని బట్టి, 'ఏమీ లేదు' అని గానీ లేదా 'వర్తించదు' అని గానీ తెలియజేయాల్సి ఉంటుంది.
3. స్వీయ ప్రకటనను టైపు చేయడం ద్వారా గాని లేదా చక్కగా అర్థం అయ్యేలా వ్రాయడం ద్వారా గాని పూరించాలి.
4. ఆస్తులకు సంబంధించిన భాగంలో వివిధ అంశాలలో కొలతలను తెలిపే విషయంలో, స్థానికంగా వాడుకలో ఉన్నటువంటి ప్రామాణికాంశాలలో మాత్రమే తెలియజేయాలి.

**<u>ఎన్నికల ఖర్చుల లెక్కల నిర్వహణపై అభ్యర్థి దాఖలు చేయవలసిన డిక్లరేషన్</u>**

_______________________________ గ్రామ పంచాయతి సర్పంచ్ / ________________________ నెంబరు వార్డు

సభ్యుని పదవికి నామినేషన్ పత్రం దాఖలు చేసిన నాకు, అనగా ____________________________________________

తండ్రి / భర్త: ______________________________________________ ; నివాసము________________________

_________________________________________________ ఎన్నిక వ్యయ ఖాతాల నిర్వహణకు సంబంధించిన

రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తరువు **నెం.** 145/SEC-B2/2018, తేది: 25.10.2018 ప్రతిని మరియు సదరు పదవులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు ఖర్చు పెట్టదగిన గరిష్ట పరిమితిని తెలియజేసే ప్రకటనను అందచేశారని ఇందు మూలంగా తెలియచేస్తున్నాను.

నిర్ణయించిన పరిమితిలోపల ఎన్నిక వ్యయాన్ని ఉంచుతానని, వాటిని వాస్తవంగా నిర్వహిస్తానని, రోజువారీ వ్యయం తాలూకు లెక్కలను నిర్ణీత నమూనాలో నిర్ణీత సమయంలో తెలియ చేస్తానని, ఇందు మూలంగా ప్రకటిస్తున్నాను.

1994-ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టము మరియు దాని ప్రకారము జారిచేసిన నియమావళిలో పొందుపరచిన న్యాయ నిబంధనలను నేను పూర్తిగా తెలుసుకున్నానని మరియు చట్టం లోని ఈ నిబంధనలతో మరియు దాని ప్రకారము చేసిన నియమావళిని అనుసరించి నడచుకుంటానని మరియు పైన తెలిపిన ఎన్నికలో పోటీ చేయు అభ్యర్థిగా పూర్తి ప్రజాస్వామ్యబద్ధంగా నడచుకుంటానని నేను ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను.

**పోటీ చేస్తున్న అభ్యర్థి సంతకం.**

నా సమక్షంలో పై డిక్లరేషను పై సంతకం చేయడమైనది.

**రిటర్నింగ్ అధికారి సంతకము**

**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం**

**నోటిఫికేషను**

**నెం.145/ SEC-B2/2018** **తేది: 25.10.2018**

విషయము: పంచాయతీ రాజ్ ఎన్నికలు – గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల, MPTC / ZPTC సభ్యుల ఎన్నికలు - పోటీ చేయు అభ్యర్థుల ఎన్నికల ఖర్చు లెక్కల నిర్వహణ మరియు పరిశీలన గురించి నిర్దేశాలు మరియు ఫార్మాట్లు - జారీ చేయడమయినది.

★★★

ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం క్రింద జరుగు ఎన్నికలో పోటీ చేయు ప్రతి అభ్యర్థి అట్టి ఎన్నికకు సంబంధించి తను నామినేషన్ వేసిన తేది నుండి ఎన్నిక ఫలితాలు ప్రకటించబడు తేది వరకు (ఈ రెండు రోజులు కలుపుకొని) చేసిన ఖర్చుల లెక్కలను తాను స్వయంగా గాని, తన ఎన్నిక ఏజెంటు ద్వారా గాని, ప్రత్యేకంగానూ మరియు యాదార్థంగాను నిర్వహించవలెను అని సదరు చట్టపు 230-ఏ సెక్షను నిర్దేశిస్తున్నది.

రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తరువు ద్వారా నిర్దిష్టపరుచునట్టి విధంగా ఎన్నికల ఖర్చులెక్కల వివరాలు ఉండాలని సెక్షను 230-ఏ యొక్క సబ్-సెక్షను (2) నిర్దేశిస్తున్నది.

పంచాయతీ రాజ్ సంస్థలలోని వివిధ స్థానాలకు పోటీ చేయు అభ్యర్థులు చేయదగు ఖర్చు గరిష్ఠ మొత్తాన్ని నిర్ధిష్ఠపరచడానికి సెక్షను 230-ఏ యొక్క సబ్-సెక్షను (3) రాష్ట్ర ఎన్నికల సంఘానికి అధికారమిస్తున్నది. జిల్లా పరిషత్తు మరియు మండల పరిషత్తు ప్రాదేశిక నియోజక వర్గాలకు పోటీ చేయు అభ్యర్థులు చేయదగు గరిష్ఠ మొత్తపు పరిమితులను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటన ద్వారా నిర్ధిష్ఠపరచవలెను.

ఎన్నికలో పోటీచేయు ప్రతి అభ్యర్థి తన ఎన్నికల ఖర్చు తుది లెక్కలను అనగా, 230-ఏ సెక్షన్ క్రింద అభ్యర్థి లేదా ఆయన ఎన్నికల ఏజెంట్ నిర్వహించిన లెక్కల యొక్క నఖలును, అట్టి ఎన్నిక ఫలితము ప్రకటించబడిన 45 రోజుల లోపల జిల్లా ఎన్నికల ప్రాధికారికి సమర్పించవలెనని ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం 1994లోని సెక్షన్ 230-బి నిర్దేశిస్తున్నది. అట్టి తుది లెక్కలను ఫలితాలు ప్రకటించబడిన తేది నుండి 45 రోజుల లోపల మండల పరిషత్తు అభివృద్ధి అధికారుల ద్వారా అభ్యర్థులు జిల్లా ఎన్నికల ప్రాధికారులకు సమర్పించవలెను.

సదరు చట్టం క్రింద కోరబడిన రీతిలోనూ, ఆ సమయంలోనూ, ఎన్నికల ఖర్చుల లెక్కను సమర్పించని అభ్యర్థిని మూడు సంవత్సరాల కాలావధి పాటు ఎన్నికలలో పోటీ చేయకుండా అభ్యర్థిని అనర్హుని చేయుటకు ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం 1994 యొక్క సెక్షన్ 19-బి రాష్ట్ర ఎన్నికల ఎన్నికల సంఘానికి అధికారమిస్తున్నది. ఒకవేళ అభ్యర్థి ఎన్నికైన యెడల లెక్కలను సమర్పించనందుకుగాను ఆయన తన పదవిని కోల్పోవును.

సందేహముల నివృత్తి కొరకు, సదరు చట్టపు 230-ఏ సెక్షన్ క్రింద ఇవ్వబడిన వివరణను ఈక్రింద మరల ఇవ్వడం జరిగింది.

వివరణ-I: ఈ చట్టపు ప్రయోజనం నిమిత్తం 'ఎన్నిక ఖర్చులు' అనగా ఎన్నికకు సంభంధించిన అన్ని ఖర్చులు అని అర్థం. ఆవేవనగా –

(ఎ) పోటీచేయు అభ్యర్థి చేసిన లేదా ఆయన అధికారమిచ్చిన ఎన్నికల ఏజెంట్ చేసిన ఖర్చులు;

(బి) ఏదైనా అసోషియేషను లేదా వ్యక్తుల సముదాయం లేదా (అభ్యర్థి లేదా ఆయన ఎన్నికల ఏజెంట్ కాని) ఎవరైనా ఇతర వ్యక్తి సంభంధిత ఎన్నిక అవకాశాలను మెరుగుపరచుటకు చేసిన ఖర్చులు; మరియు

(సి) అభ్యర్థి ఎన్నికయ్యే అవకాశాలను మెరుగుపరచేందుకు ఆయనను ప్రతిపాదించిన ఏదైనా రాజకీయ పార్టీ చేసిన ఖర్చులు ఉంటాయి.

అయితే, ఏదైనా రాజకీయ పార్టీ తన సాధారణ ప్రచారములో భాగంగా (నిర్దిష్టమైన అభ్యర్థి ఎన్నిక అవకాశాలను మెరుగుపరచేందుకు చేయు చర్యలకు భిన్నంగా) వ్రాతపూర్వకమైన లేదా ఉచ్చరించిన మాటల ద్వారా, లేదా గుర్తులు లేదా సైగల ద్వారా లేక దృశ్య-శ్రవణ సాధనముల ద్వారా లేదా ముద్రణల ద్వారా లేక ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా లేక ఇతర విధముగా చేయు ప్రక్రియలకు అయ్యే ఖర్చు 'ఎన్నికల ఖర్చు' పద పరిధిలో చేరివుండదు.

వివరణ-II: సందేహాలను తొలగించేందుకు ఈవిధముగా ప్రకటించడమైనది, ''ఎవరైనా వ్యక్తి చేసిన ఏర్పాట్లు, సమకూర్చిన సౌకర్యాలు లేదా ప్రభుత్వ సర్వీసు తన డ్యూటి నిర్వహణలో సెక్షన్ 211 యొక్క క్లాజ్ (7) లో తెలిపిన తరగతుల వారి కోసం చేసిన ఏదైనా పని లేక ఇతర చర్యకు సంబంధించి చేసిన ఏవైనా ఖర్చులను ఈ సబ్ సెక్షన్ అర్థములో అభ్యర్థి లేక ఆయన ఏజెంట్ చేసిన ఎన్నికల ఖర్చుగా భావించరాదు''.

**పోటీచేయు అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల నిర్వహణకై ప్రోఫార్మాలు:**

ఈ విషయములో లోగడ జారీ చేయబడిన సూచనలను రద్దుచేయుచూ, 1994-ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టపు 230-ఏ సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (2) క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగిస్తూ, పంచాయతీ రాజ్ సంస్థలకు జరగబోయే ఎన్నికలలో నిర్వహించవలసిన ఎన్నికల ఖర్చుకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ ఉత్తర్వులు జారీ చేయుచున్నది.

**ఏ) నిర్దేశించిన ప్రోఫార్మాలు:-**

I. ఎన్నిక ఖర్చుల లెక్కలు ఒక ప్రత్యేకమైన రిజిస్టరులో నిర్వహిస్తూ, ఈక్రింది వివరాలు పొందుపర్చవలెను.

II. ప్రోఫార్మా-I (కవరు పేజి) లో ఎన్నిక పేరు, పోటీ చేయు అభ్యర్థి పేరు, మొత్తం ఎన్నిక ఖర్చు మొదలైన వివరాలు కలిగి యుండవలెను (ప్రోఫార్మా-I ఈ ఉత్తర్వుకు జతపరచడమైనది).

III. ప్రోఫార్మా-II (విషయ సూచిక పేజి) లో రోజువారి ఎన్నికల ఖర్చు సంగ్రహము చూపవలెను (ప్రోఫార్మా-II ఈ ఉత్తర్వుకు జతపరచడమైనది).

IV. ప్రోఫార్మా-III (ప్రధాన పేజి) లో పోటీ చేయు అభ్యర్థి యొక్క రోజువారి ఎన్నిక ఖర్చుల యొక్క వివరములను చూపవలెను (ప్రోఫార్మా-III ఈ ఉత్తర్వుకు జతపరచడమైనది).

V. ప్రోఫార్మా-IV (రశీదు) లో లెక్కలు దాఖలు చేసిన అభ్యర్థికి సంబంధిత అధికారి రశీదు జారీ చేయవలెను. అంతేకాకుండా, ఇట్టి కాపీనొకదానిని ఆ అధికారికి రికార్డు రూపంలోగాను భద్రపరచవలెను. ఈ విధముగా చేయడం వలన అధికారి ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారమివ్వనివారవుతారు (ప్రోఫార్మా-IV ఈ ఉత్తర్వుకు జతపరచడమైనది).

**బి) నిర్దేశాలు:-**

1. పోటీ చేయు అభ్యర్థి లేదా ఆయన ఎన్నికల ఏజెంటు లేదా అభ్యర్థికి మద్దతుదారులు, ఏదైనా రాజకీయ పార్టీ లేదా సంస్థ లేదా అసోసియేషన్ లేదా మద్దతునిచ్చు ఇతర వ్యక్తులు అభ్యర్థి యొక్క గెలుపు అవకాశాలను మెరుగు పరుచునిమిత్తం చేసిన రోజువారి ఎన్నికల ఖర్చుల వాస్తవ లెక్కలను ప్రోఫార్మా-III లో ప్రధాన పుటలలో నమోదు చేయవలెను.
2. ప్రోఫార్మా-III లో నమోదు చేసిన లెక్కలకు వోచర్లు పొందుట అసాధ్యమైన సందర్భాలలో మినహాయించి, చట్ట ప్రకారం సరైన వోచర్లను జత చేయవలెను. అలా జత చేయనట్లయితే అవి వాస్తవమైన లెక్కలుగా పరిగణించబడవు.
3. ఖర్చులకు సంబంధించిన వోచర్లపై అభ్యర్థి లేదా ఆయన ఎన్నికల ఏజెంటు పూర్తి సంతకం చేయవలెను.
4. అభ్యర్థి లేదా ఆయనచే నియమింపబడిన ఎన్నికల ఏజెంటు ప్రచార సమయంలో నియమిత కాలిత ఖర్చుల యొక్క విషయసూచికను ఈ నోటిఫికేషన్ కు జతచేయబడిన ప్రోఫార్మా-II లో నమోదు చేసి దానిపై యదార్థతను ధృవీకరిస్తూ అభ్యర్థి లేదా ఎన్నికల ఏజెంటు సంతకం చేసిన పిమ్మట తనిఖీ మరియు పరిశీలన నిమిత్తం ప్రాధికారమివ్వబడిన అధికారులకు సమర్పించవలెను.

5. లెక్కలను సమర్పించిన మీదట రశీదు యొక్క అసలు ప్రతిని అభ్యర్థికి ఇవ్వవలెను. లెక్కలను స్వీకరించిన అధికారి రికార్డు కొరకు ఒక ప్రతిని కార్యాలయములో వుంచవలెను.

6. ఏకకాలిక పర్యవేక్షణ కొరకు ప్రొఫార్మా III లో ''రోజువారి'' వాస్తవ లెక్కలు, పోటీచేయు అభ్యర్థుల జాబితా ప్రచురించిన తేదీ మొదలుకొని, ప్రతి మూడురోజులకొకసారి అభ్యర్థి లేదా అతని ఎన్నికల ఏజెంటు, వారు వ్యక్తిగతంగా గానీ లేదా ఏదైనా ఇతర వ్యక్తితో గాని సంబంధిత రిటర్నింగు అధికారికి గాని లేదా ఆయన ద్వారా అధికారమిచ్చిన అధికృత అధికారికి గాని సమర్పించవలెను. అభ్యర్థులు సమర్పించిన రోజువారి ఖర్చుల వివరాలను ప్రచురించి, అట్టి వివరాలను ఎవరైనా వ్యక్తి / వ్యక్తులు పరిశీలన కోసం కోరినట్లయితే, అట్టి వివరాలు అందుబాటులో ఉండేలా రిటర్నింగు అధికారి తగు చర్యలు తీసుకోవాలి.

7. అభ్యర్థులు తాము పోటీ చేసిన పదవుల ఎన్నిక ఫలితాలు ప్రకటించిన 45 రోజుల లోపల మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ద్వారా సంక్షిప్తితో పాటు ఎన్నికల ఖర్చుల లెక్కల తుది రిటర్న్ను ఈ నోటిఫికేషనుకు జతపరచిన ప్రొఫార్మా I, II, III & IV లలో సమర్పించవలసి వుంటుంది.

**1860-భారత శిక్షాస్మృతి (ఇండియన్ పీనల్ కోడ్) లోని సెక్షన్ 171 ప్రకారము చేయవలసినవి:**

ఈ నిబంధనల ప్రకారము అన్నీ రాజకీయ పార్టీలు మరియు పోటీచేయు అభ్యర్థుల దృష్టికి తెచ్చేందుకు వాటిని ఈక్రింద తెలియజేయడమైనది.

సెక్షన్ 171-హెచ్. ఎన్నికలకు సంబంధించి చేసిన న్యాయవిరుద్ధమైన చెల్లింపులు: అభ్యర్థి యొక్క వ్రాతమూలకమైన సాధారణ లేదా ప్రత్యేకమైన అధికారము లేకుండా, ఆయన ఎన్నిక అవకాశములను మెరుగుపరచుటకు లేదా ఆయన ఎన్నిక అయ్యేందుకు ఏదైనా పబ్లికు మీటింగు జరుపుటకు, ఏదైనా ప్రచార ప్రకటనను, సర్క్యులరును, ప్రచురణలను లేదా ఏదైనా ఇతర విధముగాను ఖర్చుచేయు లేదా ఖర్చు చేయుటకు అధికారము పొందినవారు ఐదు వందల రూపాయల జరిమానాతో శిక్షింపబడుదురు.

ఐతే ఎవరైనా అధికారము లేకుండా పది రూపాయలకు మించని ఖర్చులు చేసి, పది రోజులలోపల అభ్యర్థి ఆమోదము పొందిన యెడల ఆ ఖర్చులు న్యాయమైన విధముగానే భావించవలెను.

అందుచే, పై నిభంధలను బట్టి చూస్తే, అభ్యర్థి ఎన్నికకు సంబంధించి ఆయన ఆమోదము లేకుండా మద్దతుదారులు ఖర్చు చేసిన యెడల, క్రిమినల్ నేరము అవుతుంది. అట్టి వ్యక్తులు, మద్దతుదారులు, రాజకీయ పార్టీలు, సంస్థా లేదా అసోసియేషన్ ప్రాసిక్యూషనుకు (అభియోగమునకు) భాద్యులగుదురు. సంబంధిత అభ్యర్థి ఆమోదముతో చేసిన అట్టి ఖర్చులన్నిటినీ న్యాయసమ్మతమైనవిగానే భావించబడతాయి.

పాటించవలసిన ఆదేశాలు:

భారత శిక్షాస్మృతి యొక్క సెక్షన్ 171-హెచ్ నిభంధనలను ఉల్లంఘింస్తూ చేయు ఎన్నికల ఖర్చుపై పటిష్టమైన అదుపును కలిగివుండేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘము భారత రాజ్యాంగము యొక్క అధికరణ 243-కె క్రింద మరియు పంచాయతీ రాజ్ చట్టం సెక్షన్ 230-ఏ క్రింద అధికారములను పురస్కరించుకొని, ఈక్రింది విధముగా ఆదేశిస్తున్నది.

(i) అభ్యర్థి యొక్క సాధారణ లేదా ప్రత్యేకమైన ఉత్తర్వు లేకుండా ఏదైనా రాజకీయ పార్టీ, ఇతర అసోసియేషను, సంస్థ లేదా వ్యక్తులు ఏవైనా కటౌట్లు, హోర్డింగులు, గోడలపై పెయింటింగులు, జెండాలు, బ్యానర్లు, బంటింగులు, వార్తా పత్రికలలో ప్రకటనలు, ఎలక్ట్రానిక్ మీడియా మొదలైన వాటిని ఏర్పాటు చేయరాదు. ఈ నియమములు ఉల్లంఘించువారిపై తీవ్రమైన దండనా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(ii) పార్టీయేతర ప్రాతిపదికపై గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయి కనుక ఈ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల మద్దతు కోసం రాజకీయ పార్టీలు ఏవైనా కటౌట్లు, హోర్డింగులు, గోడలపై పెయింటింగులు, బ్యానర్లు మొదలైన వాటిని ఏర్పాటు చేయరాదు.

(iii) ఏదైనా ఒక రాజకీయ పార్టీ, అసోసియేషన్ లేదా సంస్థ తన సాధారణ ప్రచారంలో భాగంగా, ఒక నిర్దిష్ట అభ్యర్థి ఎన్నిక నిమిత్తం తాను చేయు ప్రచారంతో సంబంధం లేకుండా ఉండునట్లు, మరియు ఈ క్రింది ఖండం (iv)కు లోబడి, ఏవైనా కటౌట్లు, హోర్డింగులు మొదలైన వాటిని ఏర్పాటు చేయవచ్చును. ఉదా:- పోస్టరు, బ్యానరు మొదలైనవి ఫలానా పార్టీకి ఓటు వేయవలసిందనే మాటలు, బొమ్మలు లేదా పార్టీ కార్యకర్తల ఫోటోలతో ఓటర్లకు విజ్ఞప్తి చేసిన యెడల, అది సాధారణ ప్రచారం అవుతుంది. అలాకాక ఫలానా అభ్యర్థికి ఓటు చేయవలసిందని పోస్టరు, బ్యానరు, మొదలైన వాటి ద్వారా ఓటర్లకు విజ్ఞప్తి చేసిన యెడల వాటికైన ఖర్చును అభ్యర్థి ఎన్నికల ఖర్చులోనే జమ చేయవలదసి ఉంటుంది.

(iv) సంబంధిత ప్రభుత్వ అధికారుల లేదా జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్, గ్రామ పంచాయతీల వంటి స్థానిక సంస్థల వ్రాతపూర్వకమైన ముందస్తు అనుమతి లేకుండా ఏ రాజకీయ పార్టీ, పోటీ చేయు అభ్యర్థి, అసోసియేషను, సంస్థ లేదా ఇతరులు పై క్లాజు (i) లేదా (iii) క్రింద ఏవైనా కటౌట్లు, హోర్డింగులు మొదలైన వాటిని ఏర్పాటు చేయరాదు;

(v) పైన తెలిపిన క్లాజు (iv) ద్వారా అనుమతిని మంజూరు చేసే ముందు పార్టీలు, అసోసియేషన్లు, సంస్థలు లేక వ్యక్తులు చేసుకున్న అప్లికేషన్లను సంబంధిత ప్రభుత్వ అధికారులు లేక స్థానిక సంస్థలు క్షుణ్ణంగా పరిశీలించి ప్రతిపాదిత స్థలంలో ఏర్పాటు చేయదలచిన కటౌట్లు, హోర్డింగులు మొదలైనవి, సాధారణ ప్రజల రక్షణ, భద్రతలకు ఆటంకంలేని విధంగానూ, ట్రాఫిక్ మారేవిధమైన పరిస్థితులకు చోటు లేకుండా ఉండేటట్లు చూడవలెను. అంతేకాకుండా పైన తెలిపిన క్లాజులు (i) మరియు (ii) లలో తెలిపినట్లు దరఖాస్తుదారు అభ్యర్థి నుండి ఏదైనా అధికారము పొందవలసి ఉన్నయెడల, ఆ విధముగా దానిని పొందినాడా లేదా అని అనుమతి మంజూరు చేసే అధికారులు పరిశీలించవలెను.

(vi) ఏవైనా రహదార్లు, రోడ్ల ప్రక్కల, జన సంచారం రద్దీగా ఉన్న చోట్ల, క్రాసింగుల వద్ద విద్యుత్తు, టెలిఫోను స్థంబాలపై, ప్రభుత్వ భవనాలు ఆస్తులపైనను సంబంధిత డిపార్టుమెంటు లేక స్థానిక సంస్థల వ్రాతపూర్వకమైన అనుమతి లేకుండా, అభ్యర్థి పూర్వ ఆమోదం లేకుండాను కటౌట్లు, హోర్డింగులు మొదలైన వాటి ఏర్పాట్లు జరుగకుండా ప్రభుత్వ అధికారులు, స్థానిక అధికార్లు జాగ్రత్త వహించవలెను. అవసరమైన అనుమతి, అధికారం లేకుండా ఏర్పాటు చేయబడిన ఏదేని కటౌటు, హోర్డింగు మొదలైన వాటిని, అందుకు బాధ్యులైన వారి ఖర్చుతో వెంటనే తొలగించవలెను.

(vii) (భారత శిక్షాస్మృతి) ఇండియన్ పీనలు కోడ్ యొక్క సెక్షను 171-హెచ్ మరియు ఆంధ్ర ప్రదేశ్ బహిరంగ స్థలమును పాడు చేయుటను నివారించు మరియు అశ్లీల ఆక్షేపణీయమైన పోస్టర్లను, ప్రకటనలను నిషేధించు చట్టం, 1997 యొక్క సెక్షన్లు 4, 5ల క్రింద తప్పిదము చేసిన పార్టీలు, అసోసియేషన్లు, సంస్థలు ఇతరులపై సంబంధిత అధికార్లు క్రిమినలు చర్యలు కూడా వెంటనే ప్రారంభించవలెను.

(viii) ఏవైనా అట్టి సంఘటనలు ఎన్నిక ఖర్చుల పరిశీలకుని, జిల్లా ఎన్నికల అధికారులకు, రిటర్నింగు అధికారులకు, పోలీసు అధికారులతో సహా ఎన్నికల నిర్వహణలోని సంబంధిత ఇతర అధికారుల దృష్టికి వచ్చిన యెడల, వారు పైన తెలిపిన క్లాజులు (vi) మరియు (vii) లలో తెలిపినట్లుగా సకాలంలో సరైన చర్యలు చేపట్టవలెను.

పై ఆదేశాల ఉల్లంఘనను తీవ్రముగా పరిగణించి, అందుకు బాధ్యులైన పార్టీలు, అసోసియేషన్లు, సంస్థలు లేదా వ్యక్తులపై అత్యంత తీవ్రమైన, కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సబంధితులందరినీ ఇందుమూలంగా రాష్ట్ర ఎన్నికల సంఘము హెచ్చరిస్తున్నది.

పైన తెలిపిన విధముగా సరైన, సత్వరమైన చర్య తీసుకొననియెడల, తన అధికార విధులను సక్రమముగా నెరవేర్చనందుకుగాను సదరు అధికారిపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు పూనుకోవడం జరుగుతుంది.

## ఎన్నికల సమయంలో ఖర్చుల ఎకౌంట్ల పరిశీలన (ఏకకాలిక పర్యవేక్షణ):

ఈ ఉత్తరువుకు జతపర్చిన ప్రోఫార్మా – III (ప్రధాన పేజీ) లోని ''రోజువారీ ఖర్చు లెక్కలు'', ప్రోఫార్మా-II (విషయ సూచిక పేజి) లో గల ''నియతకాలిక ఖర్చు సంక్షిప్తి''ని రాష్ట్ర ఎన్నికల కమీషను ప్రత్యేకంగా నిర్దిష్ట పరచే తేదీలలో, 'పోటీచేయు అభ్యర్థుల జాబితా'ను ప్రచురించిన తేదీ మొదలుకొని, ప్రతి మూడురోజులకొకసారి అభ్యర్థి లేదా అతని ఎన్నికల ఏజెంటు, వారు వ్యక్తిగతంగా గానీ లేదా ఏదైనా ఇతర వ్యక్తితో గానీ రిటర్నింగు అధికారికి గాని లేదా ఆయన ద్వారా అధికారమిచ్చిన అధికృత అధికారికి గాని సమర్పించవలెనని పోటీ చేయు అభ్యర్థులను ఆదేశిస్తున్నది. ఎన్నికల ఖర్చుల ఎకౌంట్లను సమర్పించే ప్రదేశాన్ని మరియు కాలాన్ని, వాటిని తనిఖీ / పరిశీలనకు చేపట్టే ప్రదేశాన్ని మరియు కాలాన్ని రిటర్నింగు అధికారి నిర్దేశించి అట్టి వివరాలను అభ్యర్థులకు తెలియజేయడం జరుగుతుంది.

1994-ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 232-A క్రింద రాష్ట్ర ఎన్నికల సంఘం ద్వారా నియమించబడే ఎన్నికల పరిశీలకులు కూడా ఎన్నికల ఖర్చులకు సంబంధించిన ఎకౌంట్లను పరిశీలన చేపట్టవచ్చును.

రాష్ట్ర ఎన్నికల కమీషను తెలియజేసిన గరిష్ట పరిమితికి (సీలింగు) మించి అభ్యర్థులు, వారి మద్దతుదార్లు రాజకీయపార్టీలు, సంస్థలు లేదా అసోసియేషన్లు చేయు ఖర్చును చాలావరకు తగ్గించేందుకు వీలుగా రోజువారీ రిటర్నులు, నియతకాలిక రిటర్నులను ప్రజలకు మరియు కమీషనుకు ఆయా లెక్కల తనిఖీ విషయములో సహకరించూ ఇతర సభ్యులకు అందుబాటులో స్పష్టముగా కనిపించునట్లు చేయవలెను. రిటర్నింగు అధికారి లేదా ఆయన ద్వారా అధికారమిచ్చిన అధికృత అధికారికి అట్టి ప్రతులు ఇతర పోటీ అభ్యర్థులు పబ్లిక్ లేదా ప్రభుత్వేతర సంస్థలు కోరిన మీదట జిరాక్సింగు ఛార్జీలు చెల్లింపు చేసిన మీదట వారికి భారత సాక్ష్య చట్టం, 1872 యొక్క సెక్షను 76 ననుసరించి సర్టిఫైడు కాపీని వారికి అందచేయాలని, మీడియాకు ఉచితముగాను అందజేయాలని నిర్ణయించడమైనది. అందువల్ల పోటీ చేయు అభ్యర్థులు చేసే ఖర్చు సీలింగును మించకుండా చూసేందుకు, కమీషనుకు సహకరించడానికి దోహదం చేస్తుంది. ఎన్నికల ఖర్చులను బహిరంగపరచుట వలన ఎన్నికలు స్వేచ్ఛగాను, నిష్పక్షపాతంగాను నిర్వహించడానికి వీలవుతుందని కమీషన్ భావిస్తుంది.

## ఎన్నికల ఖర్చుల తుది అకౌంట్ల సమర్పణ:

ఎన్నిక ఫలితాలు ప్రకటించిన 45 రోజుల లోపల మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ద్వారా, సంక్షిప్తితో పాటు ఎన్నికల లెక్కల తుది రిటర్నును జిల్లా ఎన్నికల ప్రాధికారులకు అభ్యర్థులు సమర్పించవలసి ఉంటుంది. 1994-ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 230-బి ప్రకారము, అభ్యర్థి తన యొక్క రిటర్ను / ఎన్నికల తుది ఖర్చుల అక్కౌంటును మండల పరిషత్తు అభివృద్ధి అధికారి కార్యాలయములో సమర్పించిన తేదినే 'సమర్పించిన తేదిగా' పరిగణనలోనికి తీసుకొనబడుతుంది. అభ్యర్థులు సమర్పించిన రిటర్నులను, ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తరువాత 45 రోజులు ముగిసిన వెంటనే, మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జిల్లా ఎన్నికల ప్రాధికారికి సమర్పించవలెను. జిల్లా ఎన్నికల ప్రాధికారి ఈ రిటర్నులను ప్రజలకు అందుబాటులో ఉంచి, 2006-ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ (ఎన్నికల నిర్వహణ) నియమాలలోని, నియమము 101, 102, 103(1)లో తెలిపిన రీతిలో తదుపరి చర్య తీసుకొనవలెను.

జిల్లా ఎన్నికల ప్రాధికారి 2006-ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ (ఎన్నికల నిర్వహణ) నియమాలలోని, నియమం 103 యొక్క ఉపనియమం (2) మరియు (7) లలో తెలియచేసిన విధముగా, 1994-ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం క్రింద కోరబడిన సమయం మరియు ఆ రీతిలో ఎన్నికల ఖర్చు లెక్కలను సమర్పించని అభ్యర్థుల విషయములో తదుపరి చర్య తీసుకొనుటకు ఉపక్రమించవలెను.

క్రింద తెలుపబడిన షరతులను సంతృప్తి పరిచే విధముగా అభ్యర్థులు సమర్పించిన రిటర్ను / తుది ఎన్నికల ఖర్చుల ఎకౌంట్లు ఉన్నప్పుడే, సదరు రిటర్ను / తుది ఎన్నికల ఖర్చుల ఎకౌంట్లు 1994-పంచాయతీ రాజ్ చట్టంలో నిర్దేశించిన ప్రకారము వున్నట్లుగా భావించబడుతుంది.

(i) ఖర్చుల అక్కౌంటు అన్నివిధాలా పూర్తిగానూ మరియు యాదార్థంగాను ఉండవలెను. ఏదైనా ఖర్చుల అక్కౌంటు నందు పూర్తి ఖర్చుల సమాచారాన్ని తెలుపనట్లయితే, అట్టి దానిని అసంపూర్ణ అక్కౌంటుగానూ మరియు సత్యదూరమైనదిగానూ పరిగణించబడి, చట్టం మరియు నియమాలలో నిర్దేశించిన విధముగా తగు చర్యలు తీసుకొనబడుతుంది.

(ii) రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రోఫార్మాలలో సమర్పించిన ఖర్చుల ఎకౌంట్లను మాత్రమే 1994-ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టములో తెలియజేసిన ప్రకారము సమర్పించినవిగా పరిగణించబడతాయి. నిర్దేశించిన ప్రోఫార్మాలకు విరుద్ధముగా వున్న ఏ ఖర్చుల అక్కౌంటునైనా 'సమర్పించని' అక్కౌంటుగా పరిగణించబడుతుంది.

ఈ ఉత్తర్వులో తెలుపబడిన అంశాలను పోటీచేయు అభ్యర్థులు ఖచ్చితంగా పాటించేందుకు, రిటర్నింగు అధికారులు ఈ సూచనల ప్రతిని పోటీ చేయు అభ్యర్థులకు అందచేసి, వారి నుండి రశీదును (acknowledgement) పొందవలసినదిగా ఆదేశించడమైనది.

**డా॥ ఎన్. రమేశ్ కుమార్**
**రాష్ట్ర ఎన్నికల కమిషనరు**

**ఈ క్రింద వారికి:-**

జిల్లా కలెక్టర్లు మరియు జిల్లా ఎన్నికల అధికార్లు అందరికి.
జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వహణాధికారులందరికి.
జిల్లా పంచాయతీ అధికారులందరికి.
రిటర్నింగు అధికారులందరికి (జిల్లా కలెక్టర్లు మరియు జిల్లా ఎన్నికల అధికార్ల ద్వారా).

## ప్రొఫార్మా – I ( కవరు పేజి)

**గ్రామ పంచాయతీలు / జిల్లా ప్రజా పరిషత్ లు / మండల ప్రజా పరిషత్ లకు ఎన్నికలు – 20…..**

**పోటీ చేయు అభ్యర్థుల ఎన్నికల వ్యయముల ఖాతా నిర్వహణ రిజిస్టరు**

| | |
|---|---|
| (a) ఎన్నిక పేరు (సాధారణ / ఆకస్మిక) మరియు సంవత్సరము | : |
| (b) పోటీ చేయు అభ్యర్థి పేరు | : |
| (c) పోటీ చేయు అభ్యర్థుల జాబితాలో సదరు అభ్యర్థి క్రమ సంఖ్య | : |
| (d) పోటీ చేయుచున్న పదవి ★ | : సర్పంచు / సభ్యుడు, వార్డు సంఖ్య ___________ <br> _________________________ (గ్రామ పంచాయతీ) |
| | : సభ్యుడు, ______________________ మం.ప్రా.ని. <br> _______________________ మండల ప్రజా పరిషత్తు |
| | : సభ్యుడు, ______________________ జి.ప్రా.ని. <br> _______________________ జిల్లా ప్రజా పరిషత్తు |
| (e) నామినేషను తేదీ | : |
| (f) ఫలితాల తేదీ | : |
| (g) ఎన్నికలలో అభ్యర్థి చేసిన మొత్తం వ్యయం (ఖర్చు) | **: రూ.** |

★ వర్తించని వాటిని కొట్టివేయండి.

## ప్రోఫార్మా-– II (విషయ సూచిక)

**పోటీ చేయు అభ్యర్థి పేరు:**

| క్ర.సం. | తేదీ | ఈ తేది నాటి ఖర్చు పద్దుల సంఖ్య | ఈ తేది నాడు చేసిన మొత్తం వ్యయము (రూ.లలో) | ఈ తేది నాడు రిటర్నింగు అధికారి / పరిశీలకుని చేత తనిఖీ చేయబడినదా? లేదా? (అవును/ కాదు) | ప్రోఫార్మా-III లో ఈ తేది నాటి వ్యయము చూపించు పుటల (పేజీల) సంఖ్యలు |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

## ప్రొఫార్మా – III (ప్రధాన పేజీలు) పద్దులవారి ఎన్నికల వ్యయ వివరాలు

**పోటీ చేయు అభ్యర్థి పేరు:**______________________ **పేజి నెంబరు:** __________

| క్ర.సం. | తేదీ | ఖర్చు పద్దు మరియు దాని వివరములు. (పరిమాణం, సంఖ్య మొదలగునవి) | పద్దు వారీ చేసిన వ్యయము (రూ.లలో) | ఓచరు/ బిల్లు యొక్క క్రమ సంఖ్య | వ్యయము(ఖర్చు) చేసిన వారు★ | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |

★అభ్యర్థి / ఎన్నికల ఏజెంటు / పార్టీ / ఇతరులు

**డిక్లరేషను:**

పైన ఇవ్వబడిన సమాచారము నాకు తెలిసినంత వరకు సరియైనది మరియు నిజమైనదని ధృవీకరించనైనది.

**పోటీ చేయు అభ్యర్థి యొక్క సంతకం**

## ఫారం-IV- రశీదు

**(అసలు ప్రతి అభ్యర్థికి ఇచ్చి, ఒక కాపీని కార్యాలయంలో భద్రపరచవలెను)**

**రశీదు (అసలు ప్రతి / కార్యాలయపు కాపీ)**

____________నెల____________సంవత్సరంలో ____________ వార్డ్ మెంబర్ / సర్పంచు __________________ గ్రామ పంచాయతీ / __________________ మండల పరిషత్తు ప్రాదేశిక నియోజకవర్గము ________________ మండల ప్రజా పరిషత్తు / ________________ జిల్లా పరిషత్తు ప్రాదేశిక నియోజకవర్గము ____________ _____ జిల్లా ప్రజా పరిషత్తు యొక్క ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల జాబితాలోని క్రమ సంఖ్య ____________ కలిగిన శ్రీ/శ్రీమతి/కుమారి ________________________ గారు, సమర్పించిన తన ఎన్నికల వ్యయ వివరాలు ఈ రోజు అనగా ____________ తేదీన నాకు ముట్టినవి.

**సంబంధిత అధికారి సంతకం**

**హోదా:మం. ప. అభివృద్ధి అధికారి / జిల్లా ఎన్నికల అధికారి**

**కార్యాలయ సీలు**

Original/Duplicate

(ఒరిజినల్ ప్రతి నామినేషన్ పేపర్ కి జతపరచాలి.

డూప్లికేట్ ప్రతిని అభ్యర్థికి ఇవ్వవలసి ఉంటుంది.)

## గ్రామ పంచాయతీ ఎన్నికలు
## నామినేషన్ పత్రాలను తనిఖీ నిమిత్తం చెక్ లిస్టు

**గ్రామ పంచాయతి పేరు** : ______________________________

**అభ్యర్థి పేరు** : ______________________________

**పోటీ చేయు పదవి పేరు** : **సర్పంచ్ / సభ్యుడు**

**వార్డు సంఖ్య మరియు పేరు** : ______________________________

**నామినేషన్ పత్రము దఖలు చేసిన తేది మరియు సమయము:** ______________________________

**నామినేషన్ పత్రము క్రమ సంఖ్య** : ______________________________

| **క్రమ సంఖ్య** | **జత పరచవలసిన పత్రాలు** | **నామినేషను పత్రము దఖలు పరచడమైనదా (అవును లేదా కాదు అని వ్రాయండి) (ఏమైనా లోపాలు / దఖలు పరచవలసిన పత్రాలు ఏమైనా ఉంటే తెలియ చేయాలి)** |
|---|---|---|
| 1. | నామినేషన్ పత్రము భాగం – III లో డిప్యూటీ తహసీల్దారు స్థాయికి తక్కువ కాని రెవెన్యూ శాఖకు చెందిన అధికారి సమక్షంలో చేసిన ప్రకటనను గానీ లేదా అర్హత గల అధికారి ద్వారా జారీ చేయబడిన కుల ధృవీకరణ పత్రము | |
| 2 | రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దిష్టపరచిన విధంగా ధరావత్తు (డిపాజిట్) | |
| 3 | అభ్యర్థికి చెందిన నేర చరిత్ర, ఆస్తులు, ఋణాలు (అప్పులు) విద్యార్హతలకు సంబంధించి, ఇద్దరు సాక్షుల ద్వారా ధృవీకరించిన స్వీయ ప్రకటన<br>(a) అన్ని గడులు పూర్తి చేయబడినవి<br>(b) అసంపూర్తిగా ఉన్న గడులు | |
| 4 | ఎన్నికల ఖర్చుల ఖాతాను నిర్వహిస్తానని నిర్ణీత నమూనాలో అభ్యర్థి రిటర్నింగు అధికారి సమక్షంలో చేసే డిక్లరేషను | |

(త్రిప్పి చూడండి)

**నామినేషన్ పత్రముతో జతపరచని ఈ క్రింద తెలిపినటువంటి దాఖలు పరచవలసిన పత్రాలు :**

(a) ____________________ తేదీ లోగా సమర్పించవలసిన పత్రాలు ____________________________________

(b) ____________________ తేదీ లోగా సమర్పించవలసిన పత్రాలు ____________________________________

(c) ____________________ తేదీ లోగా సమర్పించవలసిన పత్రాలు ____________________________________

అందినది :

________________________________ ____________________________________

**(అభ్యర్థి సంతకము)** **(రిటర్నింగ్ అధికారి / సహాయ రిటర్నింగ్ అధికారి సంతకము)**

తేదీ & సమయము: ______________________________

స్థలము : ______________________________

**గమనిక:**

1. అన్ని ఫారాలు, పత్రాలు మరియు సర్టిఫికెట్స్ మొదలైనవి నామినేషన్ వేసేందుకు ఆఖరి తేదీన సాయంత్రం 5.00 గం. ల లోపు తప్పని సరిగా దఖలు చేయాల్సి ఉంటుంది.

2. అభ్యర్థికి చెందిన నేర చరిత్ర, ఆస్తులు, రుణాలు (అప్పులు) విద్యార్హతలకు సంబంధించి, ఇద్దరు సాక్షుల ద్వారా ధృవీకరించి మరియు అన్ని గడులను పూరించినట్టి స్వీయ ప్రకటన నామినేషన్ చేసేందుకుగల గడువు ఆఖరి తేదీన సాయంత్రం 5.00 గం. ల లోపు తప్పని సరిగా దఖలు చేయాల్సి ఉంటుంది. (అభ్యర్థులు అన్ని గడులనూ పూరించవలసి ఉంటుంది. ఏదైనా సమాచారము తెలుయ చేయుటకు లేనట్లయితే, అట్టి గడిలో ''లేదు'' లేక ''వర్తించదు'' అని వ్రాయవలసియుంటుంది.

3. అభ్యర్థి చెల్లించవలసిన ఎన్నికల డిపాజిట్ మొత్తాన్ని నామినేషన్ దఖలు పరిచే ముందు గాని లేదా నామినేషన్ పత్రము దఖలుపరిచే సమయము నందు గాని చెల్లించాలి. కనుక, డిపాజిట్ చెల్లించ లేదని నోటీసు ఇవ్వవలసిన అవసరము లేదు.

# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం

## స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి

## (MODEL CODE OF CONDUCT)

భారత రాజ్యాంగంలోని 243-కె మరియు 243 జెడ్-ఎ పరిచ్ఛేధం క్రింద మరియు ఇందుకు వీలుకల్పించే ఇతర అన్ని అధికారాలను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు, మండల ప్రజా పరిషత్తులకు, జిల్లా ప్రజా పరిషత్తులకు, నగర పంచాయతీలకు, మునిసిపాలిటీలకు, మునిసిపల్ కార్పోరేషనులకు స్వేచ్ఛగా, నిజాయితీగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఇందుమూలంగా, ఈ క్రింద తెలిపిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని జారీ చేయుచున్నది.

**వర్తింపు మరియు అమలు ప్రాంతం**

1. (ఎ) దీనిని స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళిగా భావించాలి;

   (బి) ఈ ప్రవర్తనా నియమావళి పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు, మంత్రులకు, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థల మరియు స్థానిక సంస్థల ఎన్నికలతో సంబంధం వున్న ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తిస్తుంది.

2. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన తేదీ నుండి ఈ ప్రవర్తనా నియమావళి అమలులోనికి వస్తుంది. ఈ ప్రవర్తనా నియమావళి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు అమలులో ఉంటుంది.

3. ఈ నియమావళిలో ఉపయోగించిన పదజాలము మరియు భావము 1994-ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం, 1965-ఆంధ్ర మునిసిపాలిటీల చట్టం, 1955-మునిసిపల్ కార్పొరేషన్ల చట్టం మరియు వాటి ప్రకారము రూపొందించిన నియమాలలో పేర్కొన్న భావ, పదజాలాన్ని పోలి ఉంటుంది.

3(ఎ). రాష్ట్రమంతటా గ్రామీణ స్థానిక సంస్థలకు సాధారణ ఎన్నికలను నిర్వహించేటప్పుడు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి కేవలం గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే వర్తిస్తుంది, రాష్ట్రంలో గల పట్టణ స్థానిక సంస్థల పరిధిలో ఇది అమలులో వుండదు. అదే విధముగా, రాష్ట్రమంతటా పట్టణ స్థానిక సంస్థలకు సాధారణ ఎన్నికలను నిర్వహించేటప్పుడు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి కేవలం పట్టణ ప్రాంతాలకు మాత్రమే వర్తిస్తుంది, రాష్ట్రంలో గల గ్రామీణ స్థానిక సంస్థల పరిధిలో ఇది అమలులో వుండదు.

3(బి). రాష్ట్రం అంతటా కాకుండా స్థానిక సంస్థలకు పరిమిత సంఖ్యలో యాదృచ్ఛిక లేదా సాధారణ ఖాళీలను పూరించుటకు ఎన్నికల షెడ్యూలు జారీ చేసినచో ఈ ప్రవర్తనా నియమావళి వర్తింపు లేదా అమలు విధానం ఈ క్రింద విధంగా వుంటుంది.

**జెడ్పీటిసి సభ్యుడు:** ఒక జెడ్పిటిసి స్థానానికి ఎన్నిక షెడ్యూలు ప్రకటించబడినపుడు, ఆ జెడ్పిటిసి స్థానం కలిగిన **రెవెన్యూ డివిజన్ మొత్తానికి ఈ ప్రవర్తనా నియమావళి వర్తిస్తుంది.**

**ఎంపిటిసి సభ్యుడు:** ఒక ఎంపిటిసి స్థానానికి ఎన్నిక ప్రకటన వెలువడినపుడు, ఆ ఎంపిటిసి స్థానం కలిగిన **మండల ప్రజా పరిషత్తు మొత్తానికి ఈ ప్రవర్తనా నియమావళి వర్తిస్తుంది.**

**గ్రామపంచాయతీలోని సర్పంచ్ లేదా వార్డు సభ్యుడు లేదా రెండింటికి కలిపి:** గ్రామ పంచాయతీలోని సర్పంచ్ లేదా వార్డు సభ్యుడు లేదా రెండింటికి కలిపి ఒకేసారి ఎన్నిక ప్రకటించబడినప్పుడు, **ఆగ్రామ పంచాయతీ మొత్తానికి ఎన్నికల ప్రవర్తనా నియమావళి వర్తిస్తుంది.**

**మునిసిపాలిటీ / నగర పంచాయతీ సభ్యుడు:** మునిసిపాలిటీ/నగర పంచాయతీలోని సభ్యుని ఎన్నిక ప్రకటించబడినప్పుడు, ఆ **మునిసిపాలిటీ** లేదా నగర పంచాయతీ మొత్తానికి ప్రవర్తనా నియమావళి వర్తిస్తుంది.

**మునిసిపల్ కార్పోరేషన్ సభ్యుడు:** మునిసిపల్ కార్పోరేషన్ లోని సభ్యుని ఎన్నిక ప్రకటించబడినప్పుడు, అట్టి మునిసిపల్ కార్పోరేషన్ మొత్తానికి ఎన్నికల ప్రవర్తనా నియమావళి వర్తిస్తుంది.

## I. సాధారణ ప్రవర్తనా నియమావళి:

1. ఏ పార్టీ లేదా అభ్యర్థి గాని: ప్రస్తుతం నెలకొన్న విభేదాలను తీవ్రతరం చేయడము, పరస్పర ద్వేష భావాన్ని సృష్టించడము, వివిధ కులాలు, మతాల మధ్య లేదా భాషల మధ్య విభేదాలను సృష్టించే కార్యకలాపాలలో పాల్గొనరాదు.
2. జాతి, మతము, కులము, ప్రాంతము ప్రాతిపదికగా ఓటు వేయమని కోరరాదు.
3. ఎన్నికల ప్రచారానికి ప్రార్థన మందిరాలైన దేవాలయము, మసీదు, చర్చి లాంటి ప్రదేశాలను వేదికలుగా వాడుకొనరాదు.
4. ఒక అభ్యర్థి యొక్క ప్రజా జీవితానికి సంబంధం లేని వ్యక్తిగత విషయాలను గాని, లేదా వాస్తవాలను రూఢీ పరుచుకోకుండా ఎలాంటి వ్యక్తిగత ఆరోపణలు చేయరాదు.
5. ఒక రాజకీయ పార్టీపై విమర్శలు చేసేటప్పుడు అవి పార్టీ విధానాలకు, కార్యక్రమాలకు, గత చరిత్రకు మాత్రమే కట్టుబడి వుండాలి. అంతేగాని, వాస్తవాలు తెలుసుకోకుండా ఎలాంటి నిరాధార ఆరోపణలు చేయరాదు.
6. పోటీ చేయు అభ్యర్థుల వ్యక్తిగత నివాసాల వద్ద, వారి అభిప్రాయాలకు లేదా కార్యకలాపాలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు లేదా పికెటింగులు ఎట్టి పరిస్థితులలో నిర్వహించరాదు.
7. ఒక ప్రైవేటు / ప్రభుత్వ భవనాన్ని, ఆ భవన యజమాని / సంబంధిత అధికారి నుండి వ్రాత మూలకంగా ముందస్తు అనుమతి పొందకుండా, ఆ భవనముపై ఏ పార్టీగాని, అభ్యర్థి గాని, వారి అనుచరులు గాని పార్టీ / అభ్యర్థి జెండాను పాతుటకు, నోటీసు, పోస్టర్లు అతికించుట, స్లోగన్లు వ్రాయుట చేయరాదు. ఒకవేళ ఈ విషయంలో తగు అనుమతి పొందినట్లయితే అట్టి వ్రాతపూర్వకమైన అనుమతి పత్రం యొక్క కాపీని వెంటనే సంబంధిత ఎన్నికల అధికారికి పంపాలి.
8. ఎవరైనా ఒక అభ్యర్థి లేదా రాజకీయ పార్టీ వారి అనుచరులు ఎగురవేసిన జెండాను లేదా అంటించిన పోస్టర్లను ఏ ఇతర అభ్యర్థి లేదా అతని అనుచరులు తొలగించరాదు లేదా పాడు చేయరాదు.
9. ఎన్నికల చట్టం ప్రకారము అవినీతి పద్ధతులు మరియు నేరాలుగా వున్న అన్ని కార్యకలాపాలకు అన్ని రాజకీయ పార్టీలు మరియు అభ్యర్థులు తప్పనిసరిగా దూరంగా వుండాలి. అవేవంటే,-
   - (i) మతం, కులం లేదా వర్గం ప్రాతిపదికన ఓటు వేయమని లేదా ఓటు వేయవద్దని కోరుట, మరియు ఓటు వేయాలని కోరుతూ ఏదైనా మతపరమైన గుర్తును ఉపయోగించుట.
   - (ii) ముద్రించే వారి మరియు ప్రచురణ కర్త పేరు, చిరునామా పేర్కొనకుండా ఏదైనా పోస్టరు, కరపత్రం, లీఫ్లెట్, సర్క్యులర్ లేదా ప్రకటనను ముద్రించుట లేదా ప్రచురించుట.
   - (iii) ఒక అభ్యర్థి యొక్క ఎన్నిక అవకాశాలను ప్రతికూలంగా ప్రభావితం చేయాలనే ఉద్దేశంతో ఆ అభ్యర్థి వ్యక్తిగత ప్రవర్తన లేదా నడవడికకు సంబంధించి తప్పుడు లేదా అవాస్తవమైన ప్రకటనను లేదా వార్తాంశమును ప్రచురించుట.
   - (iv) మరొక రాజకీయ పార్టీ లేదా అభ్యర్థిచే ఏర్పాటు చేయబడిన ఎన్నికల సమావేశాన్ని అడ్డుకొనుట లేదా చెడగొట్టుట.
   - (v) **ఈ క్రింద సమయాలలో ఊరేగింపులు లేదా బహిరంగ సభలను నిర్వహించుట నిషిద్ధము:**

     (ఎ) మునిసిపల్ కార్పోరేషన్లు, మునిసిపాలిటీలు మరియు నగర పంచాయతీ ఎన్నికల విషయంలో పోలింగు ముగియటానికి నిర్ణయించిన సమయానికి ముందు 48 గంటల నుండి.

     (బి) జిల్లా ప్రజా పరిషత్తులు మరియు మండల ప్రజా పరిషత్తుల ఎన్నికల పోలింగు ముగియటానికి నిర్ణయించిన సమయానికి ముందు 48 గంటల నుండి.

     (సి) గ్రామ పంచాయతీలకు జరిగే ఎన్నికల విషయంలో పోలింగు పరిసమాప్తం కావడానికి నిర్ణయించిన సమయానికి ముందు 44 గంటల నుండి.
   - (vi) ఓటర్లకు ఏ రూపంలోనైనా లంచము లేదా రివార్డులు ఇవ్వజూపడం.
   - (vii) పోలింగు స్టేషనుకు 100 మీటర్ల పరిధిలోపల ఓట్ల కోసం ప్రచారం చేయుట లేదా విజ్ఞప్తి చేయుట.

(viii) పోలింగు స్టేషనుకు లేదా పోలింగు స్టేషను నుండి ఓటర్లకు ఏదైనా ప్రయాణ సౌకర్యం లేదా ప్రయాణ ఏర్పాట్లను చేయడం.

(ix) పోలింగు స్టేషను లోపల లేదా దాని దరిదాపులలో క్రమశిక్షణా రాహిత్యంగా ప్రవర్తించడం లేదా పోలింగు అధికారి తన డ్యూటీని నిర్వర్తించడంలో అడ్డగించడం.

(x) వేరొక ఓటరు పేరు మీద ఓటు వేయడానికి ప్రయత్నించడం.

10. ఏదైనా రాజకీయ పార్టీ లేదా అభ్యర్థి, ఇతర రాజకీయ పార్టీల లేదా వారి నాయకుల దిష్టి బొమ్మలను ఊరేగించడము, తగులబెట్టడం మరియు ఇతర రూపాలలో ప్రదర్శించడం చేయరాదు.

**II. సమావేశాలు:**

1. అధికృత స్థానిక అధికారుల నుండి తగిన అనుమతి పొందకుండా ఏ పార్టీ గానీ, అభ్యర్థి గానీ బహిరంగ సమావేశాలు లేదా ఊరేగింపులు నిర్వహించరాదు.
2. అధికృత స్థానిక అధికారి నుండి తగిన అనుమతి పొందకుండా ఏ పార్టీ గానీ, అభ్యర్థి గానీ లౌడుస్పీకర్లు ఉపయోగించరాదు. అంతేకాకుండా ఉపన్యాసాలు నేరుగా లేదా రికార్డు చేసిన ఉపన్యాసాలు వినిపించడం కోసం కాకుండా ఇతర విధంగా లౌడుస్పీకర్లను ఉపయోగించరాదు. సంగీతాన్ని లేదా పాటలను వినిపించడానికి లౌడు స్పీకర్లను ఉపయోగించరాదు. అనుమతి పొందిన బహిరంగ సమావేశాలు మరియు రోడ్డు షోల వద్ద లౌడ్ స్పీకర్లు ఉదయం 6.00 గంటల నుండి రాత్రి 10.00 గంటల మధ్య మాత్రమే ఉపయోగించాలి. ఇతర అన్ని సందర్భాలలో, లౌడ్ స్పీకర్లను ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల మధ్య మాత్రమే ఉపయోగించాలి. పైన తెలిపిన నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే, పోలీసు అధికారులు లౌడుస్పీకర్లను జప్తు చేయడానికి అధికారం కలిగి ఉంటారు. ఎన్నికల ప్రచారం మూలంగా ఆసుపత్రులలోని రోగులకు అసౌకర్యం కలుగకుండా నివారించడానికి ఆసుపత్రుల పరిసరాలలో ఏ విధమైన శబ్దకాలుష్యం కలుగకుండా ఉండేలా అన్ని రాజకీయ పార్టీలు మరియు అభ్యర్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
3. బహిరంగ ప్రదేశాలలో ఎన్నికల సమావేశాలను నిర్వహించడానికి అనుమతి మంజూరు చేసే విషయంలో అభ్యర్థుల లేదా రాజకీయ పార్టీల మధ్య ఏ విధమైన పక్షపాతాన్ని చూపరాదు. ఒకే ప్రదేశంలో ఒకే తేదీ, ఒకే సమయంలో సమావేశాలను నిర్వహించడానికి ఒకరికంటే ఎక్కువ మంది అభ్యర్థులు లేదా రాజకీయ పార్టీల నుండి అభ్యర్థనలు వచ్చిన సందర్భంలో మొట్టమొదట దరఖాస్తు చేసుకున్న అభ్యర్థి లేదా పార్టీకి అనుమతిని మంజూరు చేయాలి.

**III. ఊరేగింపులు:**

1. ఊరేగింపు ప్రారంభం కావటానికి ముందే దాని తేదీని, ప్రారంభ సమయాన్ని, మార్గాన్ని మరియు ఊరేగింపు ముగింపు ప్రదేశాన్ని పార్టీ లేదా ఊరేగింపు నిర్వహించే అభ్యర్థి నిర్ణయించాలి. మరియు దానిని తప్పకుండా పాటించాలి.
2. ఊరేగింపుకు అవసరమైన ఏర్పాట్లను చేయడానికి వీలుగా ఊరేగింపు వివరాలను నిర్వాహకులు స్థానిక పోలీసు అధికారులకు ముందుగా సమాచారాన్ని ఇవ్వాలి.
